# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



4 లో

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
బుధవారం 03, జనవరి 2024 పేజీలు: 04

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



2 లో



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 02:** నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. మండలంలోని వెలికట్ట గ్రామ శివారు మిషన్ భగీరథ గెస్ట్ హౌజ్ లో పంచాయతీరాజ్, ఇరిగేషన్ , మిషన్ భగీరథ, రవాణా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందని , ఖరీఫ్ లో పంటలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సారె- స్పీ కాలువల ద్వారా నీరిచ్చి రైతుల కళ్లల్లో ఆనందం నింపాలన్నది నా ఆకాంక్ష అని, అందుకు తొలి అడుగు వేస్తున్నానని తెలిపారు పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయాలని, సిసి రోడ్లు, మెటల్ రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అన్ని గ్రామాలకు మంచినీటి సరఫరా సక్రమంగా అందించేలా చూడాలని ఆదేశించారు.

# పార్టీలకతీతంగానే ప్రభుత్వ పథకాల అమలు



2 లో

-అభివృద్ధిలో అందరూ సమానం

-గణప సముద్రంలో భూములు కోల్పోయిన బాధితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

# చర్లపాలెం గ్రామానికి పేరు తెస్తున్న విద్యా కుసుమాలు



2 లో



**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 02:** మండల పరిధిలోని చర్లపాలెం గ్రామానికి చెందిన ఉస్మానియాలో మెడిసిన్ చదువుతున్న ధర్మారపు స్పందన,ఐఐటి బండిలో కెమికల్ ఇంజనీరింగ్ చదువుతున్న తన సోదరిడి వాణిశ్రీ లు మాట్లాడుతూ.. డాక్టర్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల సహకారంతో వారు అందిస్తున్న స్కాలర్షిప్ తో తోనే మాకు ఎంతో భవిష్యత్తు చేకూరుతుందన్నారు.





# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి..)




ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, మేడారం జాతర సందర్భంగా తొర్రూరు డిపో నుంచి సరిపోయే బస్సులను ఏర్పాటు చేయాలని తెలిపారు. నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి కంకణ బద్ధురాలినై ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డీఈ శ్రీనివాస్, ఏఈ వెంకటేశ్వర రెడ్డి, పీఆర్ ఏఈ యుగంధర్, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నిరంజన్ రెడ్డి తిరుపతిరెడ్డి, పెదగాని సోమయ్య, సుంచు సంతోష్, మేకల కుమార్, రాపాక సత్యనారాయణ, కుమారస్వామి సురేష్ నాయక్, సోమ రాజశేఖర్, మెరుగు మల్లేశం గౌడ్, చాపల బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగానే ప్రభుత్వ పథకాల అమలు

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జనవరి 2:

ఇందిరమ్మ రాజ్యంలో పార్టీలకతీతంగా ప్రజాపాలన కొనసాగుతుందని అభివృద్ధి పథకాల అమలులో అందరూ సమానంగానే ఉంటారని వనపర్తి ఎమ్మెల్యే వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన అభయాసం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా ఖిల్లా గణపురం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పథకాల లబ్ధి కోసం తమకు అనుకూలమైన వారికి తమ పార్టీ వారికే ప్రధాన తెచ్చేవారని నేడు అలాంటి దుస్థితి రాదని ప్రభుత్వ పథకాల అమలులో అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని చెప్పారు. ఘణపురం గణపసముద్రం రిజర్వాయర్ ఏర్పాటు లో



భూములు కోల్పోయే ప్రతి రైతుకు రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన రిజర్వాయర్ల ఏర్పాటులో భూములు కోల్పోయిన రైతులకు ఎంత నష్ట పరిహారం చెల్లించారో అంత నష్టపరిహారం ఖిల్లా ఘనపురం రైతులకు కూడా చెల్లించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఖిల్లా ఘనపురం మండలం నా దత్తత మండలం అని ఈ మండలంలోని ప్రతి గ్రామాన్ని ప్రత్యేకంగా దృష్టితో అభివృద్ధి పదంలో నడిపించేందుకు నేను కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఒక్కొక్క రోజు వేల సంఖ్యలో దరఖాస్తు వస్తున్నాయని వీటన్నింటిని పరిశీలించి ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా చర్యలు చేపడతామని ఆయన అన్నారు.గత పాలకులు కేవలం మాటలతోనే అభివృద్ధి పదాన్ని చూపించారే తప్ప క్షేత్రస్థాయిలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయకపోవడం వలన ఈ దరఖాస్తుల వెలువ కొనసాగుతుందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుతుందని ఇందులో ఎలాంటి సందేహం లేదని ఆయన సూచించారు.





# చర్లపాలెం గ్రామానికి పేరు తెస్తున్న విద్యా కుసుమాలు

(మొదటిపేజీ తరువాయి..)

డాక్టర్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల జీవితమే మాకు ఆదర్శమని,వారి లాగానే చదివి జీవితంలో గొప్పగా స్థిరపడి పేదలకు సేవ చేసి వారికి చర్లపాలెం గ్రామానికి  పేరు ప్రతిష్టలు తేవాలనేదే మా లక్ష్యం అని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో శ్రీ రామ జన్మభూమి అయోధ్య శ్రీరాముడి అక్షింతలు

ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ బామిని రఘుపతి 2 జనవరి



శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్య నుండి వచ్చిన నటువంటి అయోధ్య శ్రీ రాముడి పూజిత అక్షింతలు వాడ వాడకు గడపగడపకు వితరణ కార్యక్రమం నేడు సదాశివపేట పట్టణంలో  చెన్న బసవేశ్వర మందిరం నుండి ప్రారంభమై గడి మైసమ్మ మందిరము మార్వాడి హనుమాన్ మందిరము గుండ 14వ వార్డు అంతట వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంతో శ్రీరామ నామ స్మరణతో భజనలు పాటలు పాడుతూ మారు మోగింది. శ్రీ చెన్న బసవేశ్వర మందిరము, శ్రీ గడి మైసమ్మ మందిర%శీ% కమిటీ సభ్యులు, మహిళా మణులు సదాశివపేట పట్టణ భక్తజన బృందాలతో పెద్దలు  చిన్నారులు అందరూ కలిసి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ప్రజా పాలన

## అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ

ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ బామిని రఘుపతి 2  జనవరి



సదాశివపేట పట్టణంలో మంగళవారం నాడు ప్రజా పాలనలో భాగంగా 10 వ వార్డు కౌన్సిలర్ సాతాను శ్రీనివాస్ వారి ఆధ్వర్యంలో బసవ సేవా సదన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరిగినది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము చేపట్టిన ప్రజా పాలన  భాగంగా  10 వ కౌన్సిలర్  మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టినటువంటి ఆరు గారంటీల పథకాలను ప్రతి ఒక్కరూ కూడా వినియోగించుకోవాలన్నారు ప్రభుత్వం చేపట్టినటువంటి మహాలక్ష్మి గృహ జ్యోతి రైతు భరోసా చేయూత ఇందిరమ్మ ఇల్లు  ప్రభుత్వ పథకాలన్నిటిలోనూ అందరూ భాగస్వాములై ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని  తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో  సదాశివపేట మున్సిపల్ సిబ్బంది మరియు సదాశివపేట ప్రజలు పాల్గొన్నారు

# అచ్చంపేటలో పాల కేంద్రాలపై ఆకస్మికంగా తనిఖీలు

**పాల శాంపిల్స్ ను సేకరింపు ల్యాబ్ కు తరలింపు**

**నాణ్యత పాలలో ప్రజలకు హాని చేసే పదార్థాలు ఉంటే చర్యలు తప్పవు**

**ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు, జైలు ఊసలు లెక్కపెట్టవలసిందే**

**ఫుడ్ ఇన్స్ పెక్టర్ మనోజ్ హెచ్చరిక**




**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ జనవరి 2:** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పాల కేంద్రాలపై మంగళవారం ఫుడ్ ఇన్స్పెక్టర్ మనోజ్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.... పట్టణం లోని లింగాల చౌరస్తా, కొత్తబస్టాండు, పాత బస్టాండు, ప్రాంతాలతో పాటు పట్టణంలోని అక్కడక్కడ పాలను అమ్ముతున్న సెంటర్లపై ఆకస్మిక దాడులు నిర్వహించామని అధికారి తెలిపారు. పాలను అమ్ముతున్న వారి వద్ద నుండి పాలను సేకరించి శాంపిల్స్ ను చూసిన తర్వాత కల్తీ పాలా..లేదా మంచి పాలా.. తేడాను గుర్తిస్తామన్నారు. సేకరించిన పాల షాంపిల్స్ ను పరీక్షల నిమిత్తం పంపిస్తామన్నారు. పరీక్షలలో ఎవ్వరైనా కల్తీ పాలు అమ్ముతున్నట్లు నిర్ధారణ అయితే.. కల్తీ పాలు అమ్మిన వ్యాపారస్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించాడు. అలాగే కల్తీ పాల విషయంలో తప్పులు చేస్తే తప్పక ఊసలు లెక్కబెడతారని ఆయన హెచ్చరించారు.

**హాని పదార్థాలు..**

పాలల్లో మనుషులకు హాని కలిగించే ఏమైనా పదార్థాలు కలుస్తున్నాయా...? ఏ పదార్థాలు కలుస్తున్నాయి....? వాటి వల్ల మనుషులు కలిగే నష్టం ఏమిటి.... ? చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తు ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుందమని చూస్తే ఊరుకునేది లేదన్నారు. అట్టి వారిపై కొరడా నిలిపించడం తప్పదన్నారు. ఈ ప్రక్రియ ప్రతినెల తనిఖీలు నిర్వహిస్తా మన్నారు. పాలలో విషపదార్థాలు ఉన్నట్లు.. తేలితే ఎవరిని



ఉపేక్షించేది లేదన్నారు. ఎంతటి వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఘాటుగా హెచ్చరించారు.



# శబరిమలైలోని అయ్యప్ప స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 2**



కేరళ రాష్ట్రంలోని దట్టమైన అడవి లోని శబరిమలై ప్రాంతంలో వెలసిన అయ్యప్ప స్వామిని అచ్చంపేట శాసనసభ్యులైన డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దర్శించుకున్నారు స్థానికనాయకులు, అయ్యప్ప స్వాములతో కలిసి శబరిమలై వెళ్లిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మంగళవారం దేవాలయంలోని అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి దేవస్థాన అర్చకులతో ఆశీర్వాదం తీసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామిని దర్శించుకోవడం ద్వారా ఎంతో ఆనందంగానో సంతోషంగా ఉందని తెలిపారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**- జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కోరే రేణయ్య**

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి పోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ జనవరి 2:**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరుగ్యారంటీల అమలుకై మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరు కూడా దరఖాస్తు చేసుకోవాలని ప్రధాన జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కోరే అన్నయ్య అన్నారు. మంగళవారం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలోని ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎంపీడీవో రామ్మోహన్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కోరే రేణయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పెద్దిరాజు, ఉపసర్పంచి ఆనంద్, సింగల్ విండో డైరెక్టర్ బొంత జగన్, గ్రామ కార్యదర్శి ముత్యం, బొంత బాలకిష్టయ్య, మల్లయ్య, రాజు, అశోక్, సైదులుతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి జనవరి 2:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వనపర్తి నియోజకవర్గంలోని బుద్ధారం రిసర్వాయర్, ఖిల్లా గణపురం మండలంలోని గణపసముద్రం రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే మెగా రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే స్పందిస్తూ రైతులకు నష్టపరిహారం అందించడంతోపాటు వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులకు కేటాయిస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 02: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్ టీ యూ నూతన సంవత్సర క్యాలెండర్లను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆవిష్కరించారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కె. సుధాకరాచారి, ప్రధాన కార్యదర్శి యాకూబ్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ చేసిన పోరాటం వెలకట్టలేనిదన్నారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను విస్మరించిందని తెలిపారు. వారి పోరాటాల ఫలితంగానే ఉపాధ్యాయ బదిలీలలో పారదర్శకత పెరిగిందన్నారు. పీఆర్సీ, ఐఆర్ విషయాలలో ఉపాధ్యాయులకు మేలు జరిగేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని, పాత పెన్షన్ విధానం కొనసాగింపునకు తన వంతు తోడ్పాటు అందిస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, సామాన్యులకు సుపరిపాలన అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు చంద్రప్రకాష్, ఆర్థిక కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ రావు, ఉపాధ్యక్షులు డి. చంద్రమౌళి,నాయకులు సిహెచ్ రమేష్, పి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అభయహస్తం పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## గ్రామ సర్పంచ్ బొమ్మెర అశోక్, కార్యదర్శి బూరగడ్డ రాకేష్.

## ఎర్రబెల్లిగూడెంలో అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ...



నెల్లికుదురు (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 02: తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను అర్హులైన ప్రజలందరికీ అందజేయాలనే దృఢ సంకల్పంతో అభయహస్తం పేరిట గ్రామ గ్రామాన నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం 2వ తారీకు నుండి 6వ తారీకు వరకు కొనసాగుతుందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ బొమ్మెర అశోక్, పంచాయతీ కార్యదర్శి బూరగడ్డ రాకేష్ లు ఎర్రబెల్లిగూడెం గ్రామ ప్రజలను కోరారు. మంగళవారం నెల్లికుదురు మండలం ఎర్రబెల్లిగూడెం గ్రామంలోని రైతు వేదిక ప్రాంగణంలో అభయ హస్తం దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికి రాష్ట్ర ప్రభుత్వ పథకాలు చేరవేయాలని సంకల్పంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అర్హులైన ప్రజలందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 6వ తారీకు లోపు దరఖాస్తులు ఇవ్వలేని వారు ఎవరైనా ఉంటే తదుపరి కూడా తీసుకునే అవకాశం ఉంటుందని ఎవరు భయపడాల్సిన పనిలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శివరాత్రి సుధాకర్, దరఖాస్తు స్వీకరణ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బాధితులకు ఎల్ఓసిల అందజేత

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జనవరి 2: గోపాల్పేట మండలం పోలికపాడు గ్రామానికి చెందిన చెన్నమ్మ, వనపర్తి మండలం చిట్యాల తూర్పు తాండకు చెందిన అంతర్జాతీయ క్రీడాకారిణి శాంతి కుమారి లకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మంజూరైన రెండు ఎల్ఓసిలు అందజేసినట్లు ఎమ్మెల్యే మెగా రెడ్డి క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. పోలికపాడు గ్రామానికి చెందిన చెన్నమ్మ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అదే గ్రామానికి చెందిన సత్యశీలారెడ్డితో పాటు చిట్యాల తూర్పు తండా కు చెందిన శాంతి కుమారి వైద్య ఖర్చుల నిమిత్తం చిట్యాల రఘుపతిరావు అలాగే ఎమ్మెల్యే తనయుడు నవనీత్ రెడ్డి, ముడావత్ గోపాల్ ల సిఫారసు మేరకు ఎమ్మెల్యే మెగా రెడ్డి మంజూరు చేయించినట్లు వారు తెలిపారు. చెన్నమ్మకు రెండు లక్షలు శాంతి కుమారికి ఒక లక్ష విలువగల ఎల్ఓసిలు మంగళవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెబ్బేరు కు చెందిన రంజిత్ కుమార్ కార్యాలయ సిబ్బంది బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ఓసిలు మంజూరు చేయించిన స్థానిక నాయకులతో పాటు ఎమ్మెల్యే మెగా రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.



# చందాపూర్ లో కొనసాగుతున్న 6 గ్యారంటీల పథకాలు దరఖాస్తుల స్వీకారణ

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్)ఆర్ భరత్ జనవరి 2



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల్ చందాపూర్ గ్రామంలో 6 గ్యారంటీల పథకాల సంబంధించిన దరఖాస్తులో స్వీకరణ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు యాట ఆంజనేయులు మాట్లాడుతూ.ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్యారంటీల అమలుకై మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరు కూడా అప్లై చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ, మండల్ సిబ్బంది గ్రామ పంచాయితీ కార్యదర్శి గ్రామ పెద్దలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ.సినియర్ నాయకులు, యువకులు, పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ కి చందాపూర్ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.